ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 21-10.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలో సంక్షోభాల పరంపర కొనసాగుతున్న తరుణంలో భారత్ స్థిరత్వానికి సహానుభూతికి ప్రతీకగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
2. **పటిష్టమైన పోలీస్ దళంతోనే పటిష్టమైన దేశం సాధ్యమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.**
3. **నౌకాదళ కామాండర్ల సదస్సు రెండో సంచిక రేపు న్యూ ఢిల్లీలో ప్రారంభమౌతుంది.**
4. గత ఏడాది సెప్టెంబర్ తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్ మాసంలో మనదేశంలో మౌలిక సదుపాయాల రంగంలో ఉత్పాదన మూడు శాతం మేరకు పెరిగింది.

---------------------------

**REV. PM – LETTER**

ప్రపంచంలో సంక్షోభాల పరంపర కొనసాగుతున్న తరుణంలో భారత స్థిరత్వానికి సహానుభూతికి ప్రతీకగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దీపావళి సందర్భంగా దేశ పౌరులకు రాసిన లేఖలో మోదీ భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా సమీప భవిష్యత్తులో ఆవిర్భవిస్తుందని అన్నారు వికసిత్ ఆత్మ నిర్భరత ప్రస్థానంలో ప్రతి పౌరుడికి దేశం పట్ల తమ ధర్మాన్ని విధులను నిర్వర్తించవలసిన ప్రాథమికమైన బాధ్యత ఉందని ప్రధానమంత్రి చెప్పారు. ఆపరేషన్ సింధూర సమయంలో భారత్ న్యాయాన్ని ధర్మాన్ని నిలబెట్టడమే కాక అన్యాయానికి బదులుగా జవాబు ఇచ్చిందని ఆయన అన్నారు. ధర్మ వర్తనను కాపాడాలని అన్యాయంపై పోరాటం చేసే ధైర్యం కూడా కలిగి ఉండాలని శ్రీ రామచంద్రమూర్తి ప్రజలకు నేర్పించారని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

## DAY POLICE COMMEMORATION DAY

పటిష్టమైన పోలీస్ దళం ద్వారా మాత్రమే పటిష్టమైన జాతి నిర్మాణం సాధ్యమని ప్రభుత్వానికి ఇదే ప్రధాన లక్ష్యమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు చెప్పారు. పోలీస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని జాతీయ పోలీస్ స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఆయన సైన్యానికి, పోలీసులకు విభిన్నమైన వేదికలు ఉన్నప్పటికీ, ఇద్దరికీ జాతీయ భద్రత ఉమ్మడి లక్ష్యమని చెప్పారు. సైన్యం దేశాన్ని కాపాడితే, పోలీసులు సమాజాన్ని కాపాడతారని సైన్యం ప్రాదేశిక సమగ్రతను కాపాడితే పోలీసులు సామాజిక సమగ్రతను కాపాడతారని రాజ్ నాథ సింగ్ అన్నారు.

**S/B RAJNDH SINGH**

ఈనాటి కాలంలో పోలీసులు కేవలం శాంతి భద్రతలను కాపాడే వారే కాదని వారు సమాజంలో వ్యవస్థలను నిలబెడతారని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీన లదాఖ్ లో చైనా సైనికులతో పోరాటంలో తమ ప్రాణాలు అర్పించిన పది మంది పోలీసుల స్మృతిలో పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తారు.

**NSD**

----------------------------

## NAVY COMMANDER CONFERENCE

భారత నౌకాదళ ద్వైవార్షిక కమాండర్ల సదస్సు రెండవ సంచిక న్యూఢిల్లీలో రేపటి నుంచి జరుగుతుంది. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు ఆపరేషన్ సింధూర్, నౌకా దళం తన కార్యకలాపాల ను వేగవంతం చేసి యుద్ధ సంసిద్ధతను మరింతగా పెంచిన నేపథ్యంలో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ సదస్సు సందర్భంగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ క్యాబినెట్ కార్యదర్శి నౌకా దళ కమాండర్లను ఉద్దేశించి ప్రసంగించి స్థూలమైన జాతీయ ప్రయోజనాల గురించి 2047 వికసిత్ భారత్ వైపుగా దార్శనికతలో లక్ష్యాల గురించి ఒక దృక్పథాన్ని వారికి అందిస్తారు. రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి వైమానిక దళ ప్రధానాధికారి కూడా సదస్సులో మాట్లాడతారు. నౌకాదళంలో సీనియర్ నాయకత్వంతో జరిపే చర్చల్లో

సంయుక్తంగా ప్రణాళికలు రచించడం సైనిక కార్యకలాపాలను అమలు చేయడం సామర్థ్యాలు పెంచేందుకు అందుబాటులో ఉన్న వనరులను గరిష్ట స్థాయిలో వినియోగించడం పై చర్చిస్తారు. యుద్ధ సామర్థ్యాలను పెంచడం భారత సైన్యం, భారత వైమానిక దళం భారత తీర ప్రాంత రక్షక దళంతో కలిసి సంయుక్త చర్యలు చేపట్టడం పైన నౌకాదళం ప్రధానంగా ఈ చర్చల్లో ప్రస్తావిస్తుంది. జాతీయ నాయకత్వానికి అధికారులకు సైనిక దళాల ప్రతినిధులకు మధ్య కూలంకషంగా చర్చలు జరిపేందుకు ఈ సదస్సు అతి ముఖ్యమైన వేదికగా నిలిచింది.

**NSD**

---------------------------

## VP- RS VISIT

ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈరోజు రాజ్యసభ సచివాలయం సందర్శించి సచివాలయ అధికారులు సిబ్బంది సజావుగా సమర్థవంతంగా నడిచేందుకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. వారు అంకితభావంతో పార్లమెంట్ పని తీరుకు తమ వాటా కృషి కొనసాగించాలని కూడా ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు రాజ్యసభ సచివాలయం సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు ఉప రాష్ట్రపతి తెలియజేశారు.

**NSD**

---------------------------

## CORE INDUSTRIES DATA

గత ఏడాది సెప్టెంబర్ తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్ మాసంలో మనదేశంలో మౌలిక సదుపాయాల రంగంలో ఉత్పాదన మూడు శాతం మేరకు పెరిగింది. 8 మౌలిక పరిశ్రమల సమిష్టి సూచిక ఆధారంగా ఈ ఉత్పాదన శాతాన్ని కొలుస్తారు ఈ ఏడది ఆగస్టులో పెరుగుదల రేటు అంచనాలను 6.5 శాతానికి సవరించారు. మనదేశంలో ఉక్కు, సిమెంట్, విద్యుత్, ఎరువులతో సహా నాలుగు మౌలిక పరిశ్రమలు గత నెల సానుకూలమైన పెరుగుదల కనబరిచినట్లు వాణిజ్య  పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈరోజు తెలియజేసింది. ఉక్కు ఉత్పత్తిలో 16.1 శాతం, సిమెంటు ఉత్పత్తిలో 5.3 శాతం విద్యుత్ ఉత్పత్తి 2.1% ఎరువుల ఉత్పత్తి 1.6% మేరకు పెరుగుదల కనబరిచినట్లు మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------------

**JMM-BIHAR ELECTION**

బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందుగా ఒప్పందానికి రావడంలో విఫలమైనందుకు ఇండీ కూటమిలో తన మిత్రపక్షలైన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్, జార్ఖండ్ ముక్తి మోర్చా ఈ రోజు తీవ్రంగా విమర్శించింది. తమ పార్టీని సీట్ల పంపకం విషయంలో అయోమయ స్థితిలో ఉంచారని అందువల్ల పోటీ నుంచి ఉపసంహరించుకోవలసి వచ్చిందని జెఎంఎం విమర్శించింది. బీహార్ ఎన్నికల ప్రక్రియ ముగుస్తున్న సందర్భంగా ఇండీ కూటమిలో అంతర్గతంగా ఉన్న ఉద్రిక్త పరిస్థితి బహిర్గతమయ్యాయి. ఆరు సీట్లకు స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించిన మర్నాడే జార్ఖండ్ ముక్తి మోర్చా కూటమి నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించింది. జె ఎం ఎం సీనియర్ నాయకుడు సుదివ్య కుమార్ కూటమిలో సీనియర్ భాగస్వామ్య పార్టీలు ఝార్ఖండ్ ముక్తి ముర్చాని మోసం చేశారని సంకీర్ణ రాజకీయాల్లో నైతిక సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపించారు.

**NSD**

---------------------------

**ASHWINI- WAR ROOM**

రైల్వే మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేసిన వార్ రూమ్ ను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు సందర్శించారు. ప్రస్తుత పండుగ కాలం సందర్భంగా నడుపుతున్న ప్రత్యేక రైళ్ల సర్వీసులను రైల్వే మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన రైల్వే అధికారులను ఆదేశించారు. పండుగ కాలం సందర్భంగా భారత రైల్వేలు ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు విస్తృతంగా ఏర్పాటు చేశాయి. దీపావళి ఛాట్ పూజ సమయంలో రైల్వే శాఖ 12 వేల ప్రత్యేక రైలు నడుపుతుంది.

**NSD**

---------------------------

**దక్షిణ మధ్య రైల్వే:**

పండుగల సీజన్ లో అదనపు రష్ ను తట్టుకునేందుకు దసరా నుంచి ఛత్ పూజ వరకు ఎనిమిది వందల పైగా ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ చెప్పారు. హైదరాబాద్ లో కొద్ది సేపటి క్రితం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ  ప్రతి రోజు అదనంగా లక్ష మంది వరకు ప్రయాణీకులను వారి గమ్య స్థానాలకు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 24 గంటలూ క్రౌడింగ్ ట్రెండ్ ను పర్యవేక్షంచినట్లు, అదనపు రద్దీని డీల్ చేసెందుకు అదనపు కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేయటంతో పాటూ, అదనపు సిబ్బందిని మొహరించినట్లు, బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.  దక్షిణ మధ్యరైల్వేలో దాదాపు అన్ని ప్రధాన స్టేషన్లలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనెజర్ చెప్పారు.

**MSL**

-------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలు పంచుకునే మన్ కి బాత్ ప్రసంగం ఈనెల 26వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. నెల నెల మన్ కీ బాత్ ప్రసంగాల పరంపరలో ఇది 127వ సంచిక. ఈ కార్యక్రమానికి ప్రజలు తమ సలహాలు సూచనలను టోల్ ఫ్రీ నెంబర్ 1800117800 నంబర్ కు అందించవచ్చు. నరేంద్ర మోడీ యాప్ మై గావ్ ఓపెన్ ఫోరంకి ఈనెల 24వ తేదీ వరకు తమ సూచనలను అందించవచ్చు.

**NSD**

---------------------------

**DAY IMD WEATHER**

భారత వాతావరణ శాఖ ఈరోజు తమిళనాడుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పుదుచ్చే.రి కరైకల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనుస్తాయని కూడా హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవుల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని, ఒడిశా, తెలంగాణ, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఉరుములతో కూడిన జల్లులు పడతాయని వాతావరణం శాఖ తెలియజేసింది. అరేబియా

సముద్రంలో ఆగ్నేయ, నైరుతి, తూర్పు మధ్య ప్రాంతంలో తుఫాన్ వాతావరణం నెలకొంటుంది, ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో వాయునాన్యత వెరీ పూర్ శ్రేణికి చేరుకుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఈ విషయం తెలియజేస్తూ ఈ మధ్యాహ్నం వాయు నాణ్యత సూచి 357 వద్ద నిలిచిందని కాలుష్య నియంత్రణ బోర్డు తెలియజేసింది.

**NSD**

---------------------------

**REV. PM – LETTER** Prime Minister Narendra Modi has said that Bharat has emerged as a symbol of both stability and sensitivity at a time when the world is going through multiple crises. In a letter to the citizens of the country on the occasion of Diwali, Mr Modi said that India is on track to become the third-largest economy in the world in the near future. He said, in this journey of a Viksit and Aatmanirbhar Bharat, it is the primary responsibility of every citizen to fulfill their duties toward the nation.

Prime Minister Modi said, during Operation Sindoor, India not only upheld righteousness but also avenged injustice. Mr Modi said, Lord Shri Ram teaches people to uphold righteousness and also gives us the courage to fight injustice.

**DAY POLICE COMMEMORATION DAY**

Defence Minister Rajnath Singh today said that only a strong police force can build a strong nation, and this is the aim of the government. He said this in his address after laying a wreath and paying homage to the martyrs at the National Police Memorial in New Delhi on the occasion of Police Commemoration Day. Mr Singh said, the military and police may have different platforms, but their mission is the same, which is national security. The military protects the country; the police protect society. While the military ensures geographic integrity, the police safeguard India's social integrity. He also said that in today’s time, police has to fight perception along with maintaining law and order in the society.

The Defence Minister added that as the country enters the Amrit Kal and looks toward building a 'Viksit Bharat' by 2047, balancing India's internal and external security has become more important than ever.

Police Commemoration Day is observed every year on 21st October to pay homage to ten valiant policemen who laid down their lives in an ambush laid by heavily armed Chinese troops at Hot Springs, Ladakh. Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, Heads of Central Armed Police Forces, Central Police Organisations also paid homage to the martyrs by laying wreaths. A joint parade of Central Armed Police Forces and Delhi Police was held.

**NAVY COMMANDER CONFERENCE**

The second edition of Indian Navy's biannual Commanders' Conference 2025, will begin from tomorrow in New Delhi. Three days conference assumes greater significance in the backdrop of 'Operation Sindoor' and the Navy's high tempo of operations and combat preparedness.

During the Conference, Defence Minister Rajnath Singh and Cabinet Secretary will address the Naval Commanders and provide a perspective on broader national interests and the vision towards Viksit Bharat 2047. The Chief of Defence Staff and the Chief of the Air Staff will also address the conference and embedded discussions with senior naval leadership. Interactions would aim for harnessing synergy in joint planning and execution of operations and optimising resources for capability enhancement.

The Navy's focus on enhancing combat capabilities, interoperability, and joint Operations with Indian Army, Indian Air Force, and Indian Coast Guard (ICG) underscores its resolve to deter emerging threats and showcase maritime prowess in the IOR and Indo-Pacific.

The conference serves as a platform for close interaction with national leadership and bureaucrats, and fine tune Navy's outlook towards mitigating multi-dimensional challenges in the current geo-strategic environment.

**JMM-BIHAR ELECTION**

The Jharkhand Mukti Morcha (JMM) today launched a sharp attack on its INDIA bloc allies, Congress and RJD for failing to clinch a poll pact for the Bihar Assembly Elections. The party accused them of keeping the party bewildered over seat-sharing arrangements and forcing it to withdraw from the contest. As the Bihar polls draw closer, internal tensions have surfaced within the Grand Alliance, with the JMM announcing its exit from the alliance just a day after declaring plans to contest six seats independently. Senior JMM leader Sudivya Kumar in Giridih alleged that the senior partners had undermined the JMM's position and betrayed the principles of coalition politics. Party spokesperson Manoj Kumar Pandey said, JMM did not want to be excluded from the alliance and made every possible effort, but unfortunately, the party failed in its attempts.

Reacting to the development, Congress leader Rakesh Sinha said the JMM deserved to get seats for the upcoming polls, but Congress should not be blamed for it. He said, the Congress has always made sacrifices for the sake of the alliance and it wants the alliance to be formed with full strength.

**VP- RS VISIT**

Vice President C. P. Radhakrishnan today visited Rajya Sabha Secretariat and appreciated the role of its officials and staff in ensuring the smooth and effective functioning of the Upper House. In a social media post, Mr Radhakrishnan also encouraged them to continue contributing with dedication and professionalism to strengthen parliamentary functioning. While interacting with the staff, he also extended Diwali greetings to them.

**CORE INDUSTRIES DATA**

India's infrastructure output, as measured by the combined Index of Eight Core Industries (ICI), has increased by 3 per cent in September this year compared to the same period year ago. The final growth rate for August this year was revised upward at 6.5 per cent. Four of India's core sectors including of steel, cement, electricity and fertilizers recorded positive growth during the last month, according to

the provisional data released by the Ministry of Commerce and Industry today.

Steel production witnessed a robust growth of 14.1 per cent, Cement production increased by 5.3 per cent, Electricity generation was up by 2.1 per cent and Fertilizer production gained 1.6 per cent.

Conversely, Natural gas dipped by 3.8 per cent, Petroleum Refinery Products decreased 3.7 per cent, Crude Oil production fell by 1.3 per cent and Coal production fell 1.2 per cent. The cumulative growth rate of ICI during April to September period is 2.9 per cent provisionally as compared to the corresponding period of last year.

**ASHWINI- WAR ROOM**

Union Minister of Railways Ashwini Vaishnaw today visited the War Room set up at Rail Bhawan in New Delhi. During his visit, Mr Vaishnaw reviewed the staus of special trains being run during the ingoing festive season from the war room. He also issued instructions to the Railway officials to ensure that passengers do not face inconvenience in reaching their respective destinations.

During the ongoing festive season, Indian Railways has made extensive arrangements to handle the rise in passenger demand. To ensure smooth travel during Diwali and Chhath Puja, the Railways is operating over 12 thousand special trains.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani on 26th October. It will be the 127th episode of the monthly radio programme. People can submit their ideas and suggestions for the programme through the toll-free number 1800-11-7800. They can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. Suggestions for the upcoming episode will be accepted until the 24th of this month.

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour alert for Tamil Nadu today. The weather agency has forecast heavy

to very heavy rainfall in Puducherry and Karaikal. IMD has said that the conditions of heavy rainfall are likely to prevail over parts of Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, Lakshadweep and Andaman and Nicobar Islands. The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Odisha, Telangana, Interior Karnataka, Kerala, Lakshadweep and Andaman and Nicobar Islands. According to IMD, squally weather conditions is likely to prevail over Southeast, adjoining Southwest and East central Arabian Sea, Lakshadweep, along and off Karnataka, Kerala and adjoining South Tamil Nadu coasts today.